ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ : 07.12.2025 సమయం : 18.10

1. రేపటి నుంచి రెండ్రోజుల పాటు హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ కు 44 దేశాల నుంచి 154 మంది విదేశీ ప్రతినిధులు, 3వేల మంది సీఈవోలు హాజరుకానున్నారు.
2. నిస్వార్థంగా ప్రజా సేవ చేసే అభ్యర్థులను సర్పంచులుగా, వార్డు సభ్యులుగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిపించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు.
3. రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, హామీలు అమలు చేయని నయవంచన పరిపాలనగా కొనసాగుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు.
4. వివాదాలు, కోర్టు కేసుల్ని త్వరితంగా పరిష్కరించుకునేందుకు డిసెంబర్ 21న రాష్ట్రవ్యాప్తంగా లోక్ అదాలత్ లు నిర్వహిస్తున్నట్లు హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ వెల్లడించింది.

గ్లోబల్ సమ్మిట్

ఈనెల 8, 9 తేదీల్లో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించే గ్లోబల్ స మ్మిట్ కు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. మీర్ ఖాన్ పేటలో 100 ఎకరాల విస్తీర్ణంలో ఈ సదస్సును నిర్వహించనున్నారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా నిర్దేశించుకుని రాష్ట్రప్రభుత్వం.. ఈ సదస్సులో డాక్యుమెంటును విడుదల చేస్తుంది. వివిధ అంశాలపై 27 సెషన్లలో చర్చలు నిర్వహిస్తారు. 2047 సంవత్సరం విజన్ డాక్యుమెంట్ రాష్ట్ర ప్రభుత్వం రూపకల్పన చేస్తుంది. లక్ష కోట్ల పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సదస్సు నిర్వహిస్తోంది. ఈ సమ్మిట్ కు 44 దేశాల నుంచి 154 మంది విదేశీ ప్రతినిధులు, 3 వేల కంపెనీ సీఈవోలు హాజరవుతున్నారు. రేపు మధ్యాహ్నం ఒకటిన్నరకు గ్లోబల్ సమ్మిట్ ను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రారంభిస్తారు.

డెస్క్

పొంగులేటి

రేపటి నుంచి రెండ్రోజుల పాటు జరిగే గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ దశ దిశ మారుస్తుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఉన్నత నగరాల స్థాయికి ఫ్యూచర్ సిటీ చేరుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రణాళికలకు ఊతం ఇచ్చే విధంగా ఈ సదస్సు ద్వారా పెట్టుబడులు రానున్నాయని ఆయన తెలిపారు.

డెస్క్

రేవంత్ రెడ్డి - రెండేళ్లు

రాష్ట్రముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసి నేటికి రెండేళ్లు పూర్తయ్యాయి. 2023, డిసెంబర్ 7న ఆయన ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. 2006లో జడ్పీటీసీ సభ్యుడిగా గెలిచి.. ఆయన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ఎంపీగా గెలిచారు. 2021లో పీసీసీ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి.. కాంగ్రెస్ పార్టీని అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించారు. 2023లో 119 స్థానాలకు ఎన్నికలు జరగగా.. కాంగ్రెస్ పార్టీ 64 సీట్లలో విజయం సాధించి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది.

డెస్క్

సీతక్క

నిస్వార్థంగా ప్రజా సేవ చేసే అభ్యర్థులను సర్పంచులుగా, వార్డు సభ్యులుగా గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలిపిస్తే వారు గ్రామాభివృద్ధికి కృషి చేస్తారని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి  దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. ఈ రోజు   ములుగు జిల్లా ఏటూరునాగారంలో మంత్రి సీతక్క పలు వార్డులలో ఎన్నికల ప్రచారం చేశారు. రాష్ట్రంలో  తమ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థు లను గెలిపించాలని  ఓటర్లను కోరారు.  ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఆకాశవాణితో మాట్లాడుతూ...

బైట్

పీటీసీ ములుగు

కిషన్ రెడ్డి

పదేళ్ల బీఆర్ఎస్ పాలన వల్ల తెలంగాణ రాష్ట్రం అప్పులమయంగా మారిందని, రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నయవంచన పరిపాలనగా కొనసాగుతోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ఈరోజు మహా ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చని హామీలను ప్రస్తావిస్తూ.. ఛార్జిషీట్ విడుదల చేశారు.

బైట్

డెస్క్

లోక్ అదాలత్

వివాదాలు, కోర్టు కేసుల్ని త్వరితంగా పరిష్కరించుకునేందుకు డిసెంబర్ 21న రాష్ట్రవ్యాప్తంగా లోక్ అదాలత్ లు నిర్వహిస్తున్నట్లు హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీ వెల్లడించింది. సివిల్, చెక్ బౌన్స్, వివాహసంబంధ వివాదాలు, రాజీకి అవకాశం ఉన్న క్రిమినల్ కేసుల్ని ఈ లోక్ అధాలత్ లో పరిష్కరించుకోవచ్చని అధికారులు తెలిపారు.

డెస్క్

ఐటీఐ - సిరిసిల్ల

నైపుణ్యవంతమైన సాంకేతిక శిక్షణ పొందడం ద్వారా యువత సత్వరం ఉద్యోగాలు, ఉపాధి పొందే అవకాశం ఉందని ప్రభుత్వ ఐటీఐ కళాశాల ప్రిన్సిపల్ ఎస్. కవిత అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలంలోని

మండెపల్లి ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో రేపు జాతీయ అప్రెంటిస్ షిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

బైట్

పీటీసీ రాజన్న సిరిసిల్ల

సప్తతి సంచిక

నిరంతర సాహితీ కృషీవలుడి గా, వివిద సాహితీ ప్రక్రియల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని దాస్యం సేనాధిపతి దక్కించుకున్నారని మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు. హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఉదయసాహితి తెలంగాణ సంస్థ ఈరోజు నిర్వహించిన దాస్యం సేనాధిపతి సప్తతి సంచిక అక్షర గీతం ఆవిష్కరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, గ్రంథాన్ని ఆవిష్కరించారు. మూడు వందల మందికి పైగా కవులు , రచయితలు, బంధు మిత్రులు సేనాధిపతి వ్యక్తిత్వాన్ని , జీవితాన్ని, సాహిత్యాన్ని విభిన్న కోణాల్లో ఈ గ్రంథంలో ఆవిష్కరించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ , మాజీ మంత్రి అమర్ సింగ్ తిలావత్, కవులు డాక్టర్ అమ్మంగి వేణు గోపాల్ , డాక్టర్ నలిమెలభాస్కర్, లక్ష్మయ్య, ఐనంపూడి శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

డెస్క్

ఎన్నికలు – ఆసిఫాబాద్

ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల ను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ నీతిక పంత్ తెలిపారు. రాజకీయ నాయకులు ఎన్నికల ప్రవర్తన నియమావళి ని పాటించేలా , ఈ విషయంలో ప్రజలను చైతన్యవంతులను చేయడ మే లక్ష్యంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని కాగజ్ నగర్ లో పోలీస్ బలగాలతో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ కు ఏఎస్పి చిత్తరంజన్ హాజరయ్యారు.

పీటీసీ ఆసిఫాబాద్

మెదక్ కలెక్టర్

గ్రామపంచాయతీల ఎన్నికల నేపథ్యంలో మెదక్ జిల్లా వ్యాప్తంగా విస్తృత తనిఖీలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా మంభోజిపల్లి టోల్ ప్లాజా వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పని తీరును ఆయన పరిశీలించారు. ఇప్పటివరకు సోదాలలో పట్టుబడిన మద్యం, డబ్బు వివరాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నా రు. ఎన్నికల ప్రవర్తన నియామావళి ముగిసే వరకు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని , వాహన పరిశీలన మొత్తం వీడియో గ్రఫీ తప్పనిసరిగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

పీటీసీ, మెదక్

హైకోర్టు-లంబాడీలు

1956 తర్వాత మహారాష్ట్ర నుంచి వలస వచ్చి తెలంగాణలో స్థిరపడ్డ లంబాడీలు ఎస్టీ కేటగిరీ కిందికి రాబోరని హైకోర్టు స్పష్టం చేసింది. 1950 నాటికి తెలంగాణలో నివసించే లంబాడీలు, వారి పూర్వీకులు, మహారాష్ట్ర నుంచి అప్పటికే వచ్చిన లంబాడీలకు మాత్రమే ఎస్టీ కేటగిరీ వర్తిస్తుందని హైకోర్టు స్పష్టం చేసింది.

డెస్క్